కష్ట‘పది’ చదవాలి



సాయంత్రం వేళ విద్యార్థులను చదివిస్తున్న లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయులు

- ఏప్రిల్ మూడు నుంచి పరీక్షలు
- ప్రణాళికా బద్ధంగా సిద్ధం కావాలి
- అన్ని సబ్జెక్టుల రివిజన్‌పై దృష్టి

నియోజకవర్గం	జెడ్పీ ఉన్నత పాఠశాలలు	విద్యార్థులు
ఆమదాలవలస	50	2,245
నరసన్నపేట	48	2,385
పాతపట్నం	57	3,258

ఆమదాలవలస: విద్యార్థి ఉజ్వల భవిష్యత్‌కు తొలి మెట్టు పదో తరగతి. బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే పైచదువులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. చదువుకైనా, ఉద్యోగానికైనా టెన్త్ ఉత్తీర్ణతే తొలి అర్హతగా పరిగణిస్తారు. మరికొద్ది రోజుల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏడాదంతా కష్టపడి చదివిన చదువుకు ప్రతిఫలం పరీక్షల్లో కనిపించాలంటే ఉన్న కొద్దిపాటి సమయాన్ని శ్రద్ధతో సద్వినియోగం చేసుకుంటే ఉత్తమ మార్కులు సాధించం ఖాయం. వచ్చే నెల మూడో తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇందులో భాగంగా ప్రధానంగా ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం, ఎస్ఎన్‌పేట, సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠశాల పనివేళలు ముగిశాక సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఒత్తి లేకుండా పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలో శిక్షణ ఇస్తున్నారు. ఉపాధ్యాయులే స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పరీక్షల ఆవశ్యకతను వివరిస్తున్నారు. ఇళ్లలో మోబైల్ గేమ్స్, సోషల్ మీడియా పోస్టులు, కొత్త సినిమా కబుర్లు, క్రికెట్ మ్యాచ్‌లు వంటి జోలికెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. ఉన్న కొద్ది సమయాన్ని సంపూర్ణంగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని బోధిస్తున్నారు. ఇలాంటి కీలక సమయంలో అనవసర ఒత్తిళ్లకు గురై కాలాన్ని వృథా చేసుకోవద్దని సూచిస్తున్నారు. నెలల తరబడి నేర్చుకున్న పాఠాలను ప్రణాళికా బద్ధంగా రివిజన్ చేసుకోవాలని వివరిస్తున్నారు. మరోవైపు వెనకబడిన విద్యార్థులను గుర్తించి మరింత శ్రద్ధతో పాఠ్యాంశాలు బోధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. అన్ని పాఠ్యాంశాలను విద్యార్థులు కచ్చితంగా రివిజన్ చేసుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

రాత్రి వేళ ఎక్కువుగా మేల్కోవద్దు



కష్టపడి చదవాలి. రాత్రి వేళ ఎక్కువగా మేల్కొని ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. చక్కటి శాఖాహారం, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలి. సినిమాలు, టీవీలు, ఇతరత్రా సరదాలకు కొద్దరోజులు దూరంగా ఉండాలి. ప్రణాళికా బద్ధంగా సమయాన్ని వినియోగించుకోవాలి. ఇతరులతో పోల్చుకొని నిరుత్సాహ పడకూడదు. విజయం సాధించబోతున్నాననే ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలి.

–మెండ శ్యామలరావు, బయాలజీ ఉపాధ్యాయుడు, లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్, ఆమదాలవలస

చేతిరాతకు పనిపెట్టాలి



రివిజన్ చేయడంతో పాటు ఆ ప్రశ్న, జవాబులను రెండు, మూడుసార్లు రాయడం ద్వారా పూర్తిస్థాయిలో గుర్తుంటుంది. పరీక్షలు రాసేటప్పుడు ప్రశ్నను బాగా చదివి అర్థం చేసుకొని సమాధానాలు రాయాలి. అంతేకాకుండా రివిజన్ చేసేటప్పుడు ప్రశ్న, జవాబులను అర్థం చేసుకోవాలి. అన్ని సబెక్టులపై దృష్టి పెట్టాలి.

– బొడ్డేపల్లి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు, మున్సిపల్ హైస్కూల్, చింతాడ, ఆమదాలవలస

క్లుప్తంగా

ఘనంగా ఆలయ ప్రతిష్ట మహోత్సవం



స్వామివారికి పూజలు చేస్తున్న నాయకులు

సారవకోట: బెజ్జి గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్తులు రూ. 20 లక్షలతో నిర్మించిన దేవాలయంలో గురువారం నుంచి ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభించగా.. రెండో రోజు విగ్రహ ప్రతిష్ట, దర్పదర్శనం కార్యక్రమాలు చేపటారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ చేశారు. ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి చిన్నాల వెంకట సత్యన్నారాయణ, సర్పంచ్‌లు గొంటి లక్ష్మణరావు, పోలాకి చిన్నబాబు, మాజీ సర్పంచ్‌లు బొడ్డెపల్లి సుధాకరరావు, బాద్ర లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విశ్వశాంతిలో ఫౌండేషన్ తరగతులు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పోలాకి: మండల కేంద్రం పోలాకిలోని విశ్వశాంతి హైస్కూల్లో ఈ ఏడాది నుంచి విద్యార్థులకు ఐఐటీ ఫౌండేషన్ తరగతులు నిర్వహించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ మెట్ట జనార్దనరావు తెలిపారు. దీనికి సంబంధించి శుక్రవారం పాఠశాలలో ప్రత్యేక ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి వరకు సీబీఎస్ఈ సిలబస్‌లో తరగతులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిర్వహిస్తామని చెప్పారు. గ్రామీణప్రాంత విద్యావ్యవస్థలో ఇది తొలి ప్రయత్నమన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చెప్పారు.

లేగదూడల పెంపకంపై దృష్టిసారించాలి

సరుబుజ్జిలి: లేగదూడలను పాడిరైతులు అధికంగా పెంచాలని డీఎల్‌డీఏ డిప్యూటీ డైరెక్టర్ శివ్వాల మన్మథరావు అన్నారు. కొండవలస గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. లింగనిర్ధారణ వీర్యం ఉపయోగించి ఆడదూడలు పుట్టే పథకం, దూడల యాజమాన్యం, దూడల పోషణ కోసం ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ సుబ్రహ్మణ్యం పాడిరైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉత్సాహంగా పశుపోషణ చేసిన రైతులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లావేటి అనిల్‌కుమార్, స్థానిక సర్పంచ్ లావేటి విశ్వేశ్వరరావు, పశువైద్యులు సతీష్‌కుమార్, కరుణ, డీఎల్‌డీఏ డాక్టర్ రాధాకుమారి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా కృష్ణ



సదాశివుని కృష్ణ

నరసన్నపేట: నరసన్నపేట మిలీనియం లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా సదాశివుని కృష్ణ ఎంపికయ్యారు. 2023–24 లైనిస్టిక్ సంవత్సరానికి ఆయన అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. ఈమేరకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన కార్యవర్గం త్వరలో ఎంపిక చేసి ఏప్రిల్ నెలలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తామని ప్రస్తుత అధ్యక్షుడు బోయిన బాలకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి



మాట్లాడుతున్న సూర్యం

పాతపట్నం: వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలని, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సచివాలయ మండల కన్వీనర్ ఏనుగుతల సూర్యం అన్నారు. పెద్దలోగిడి, బూరగాం గ్రామ సచివాలయ పరిధిలోని వలంటీర్లు, గృహ సారధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరువ చేయాలన్నారు. ప్రతి నెల సంక్షేమ క్యాలండర్‌ను ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్మాన కుమార్‌రెడ్డి, జోగారావు, ప్రభాకరరావు, నాయకులు ప్రహల్లాధ పుల్లాయ్, మురళీ ఆప్పో, ఎస్.శ్రీనివాసరావు, బుజింగరావు, అప్పలరాజు పాల్గొన్నారు.

వాహనాల వేలం

ఆమదాలవలస: ఆమదాలవలస ఎస్ఈబీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం తరలిస్తూ పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలను సెబ్ సీఐ కె.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వేలం నిర్వహించగా 16 మంది పాల్గొన్నారు. వీటిని ఇద్దరు వ్యక్తులు రూ. 85 వేలకు దక్కించుకున్నారు. నిబంధనల మేరకు వాహనాలను పాటదారులకు అధికారులు అందజేశారు.

మెట్టూరు పీహెచ్‌సీ నిర్మాణానికి స్థలం అప్పగింత



కొలతలు వేస్తున్న సర్వే సిబ్బంది

కొత్తూరు: పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషితో మెట్టూరు గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సుమారు పది నెలల క్రితం ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో భవన నిర్మాణాల కోసం మెట్టూరు బిట్–1లో రెవెన్యూ అధికారులు ఎకరా భూమిని కేటాయించారు. ఈ స్థలాన్ని ఈ నెల 23వ తేదీన రెవెన్యూ అధికారులు వైద్యఆరోగ్య శాఖకు రెవెన్యూ అధికారులు అప్పగించారు. దీంతో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. రెండు కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ అధికారులు శుక్రవారం స్థలాన్ని పరిశీలించగా.. ఆర్అండ్‌బీ జేఈ రాజశేఖర్‌కు కురిగాం పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి శ్రీలక్ష్మి సచివాలయం సర్వేయర్‌తో కొలతలు వేయించి సంబంధిత పత్రాలను అందుకున్నారు. త్వరలోనే టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామని జేఈ తెలిపారు. కాగా నిర్మాణం పూర్తయినంత వరకు కురిగాం పీహెచ్‌సీలో మెట్టూరు పీహెచ్‌సీని నిర్వహిస్తామని ప్రధాన వైద్యాధికారి శ్రీలక్ష్మి చెప్పారు. స్థల వివాదం కారణంగా పీహెచ్‌సీ భవన నిర్మాణాలు ఇంతవరకు జరగలేదు. చివరకు ఎమ్మెల్యే చొరవతో స్థలం వివాదం కూడా సద్దుమణిగింది.

రైతు సంఘాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న సాంబమూర్తి

పాతపట్నం: గిరిజన రైతులు సంఘాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని బ్రెడ్స్ సంస్థ కార్యదర్శి వి.సాంబమూర్తి అన్నారు. ప్రహారాజపాలెంలోని బ్రెడ్స్ సంస్థ కార్యాలయంలో బ్రెడ్స్, హెచ్ఎస్‌బీసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం గిరిజన రైతులకు రైతు ఉత్పత్తి సంఘం విధులు, బాధ్యతలపై ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఎవరైతే ఉన్నారో వారు రైతు ఉత్పత్తి సంఘంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రిసోర్స్‌పర్సన్ బి.ఆనంద్, జె.వి.రమణలు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో రైతు సంఘాలను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు సంతోష్, మహేష్, పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు మండలాలకు చెందిన గిరిజన రైతులు పాల్గొన్నారు.

అవగాహనతోనే క్షయ వ్యాధికి చెక్

- ఊరూరా అవగాహన ర్యాలీలు



హిరమండలం: మానవహారం చేస్తున్న దృశ్యం



నరస్ననపేట: క్షయ రోగికి పౌష్టికాహారం కిట్ అందజేస్తున్న డాక్టర్ జయశ్రీ

నరస్ననపేట: ఒకరి నుంచి మరొకరికి గాలి ద్వారా వచ్చే క్షయ (టీబీ) వ్యాధిని అవగాహనతోనే నిరోధించగలమని నరసన్నపేట వంద పడకల ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ జయశ్రీ అన్నారు. ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ఈ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన మందులు సక్రమంగా వాడితే టీబీ వ్యాధి సకాలంలో నయమవుతోందన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి త్రి టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మాకివలస పీహెచ్‌సీలో కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శిరీషా ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు.

పాతపట్నం: క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని బైదలాపురం పీహెచ్‌సీ వైద్యుడు జి.సదాశివ అన్నారు. వైద్య సిబ్బంది క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ.. క్షయ ప్రమాదకరమైన వ్యాధికాదన్నారు. కార్యక్రమంలో ఈవో లింగమూర్తి, సూపర్‌వైజర్ క్రిష్ణమూర్తి, బాబూరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

హిరమండలం: క్షయవ్యాధి ఒకరి నుంచి మరొకరికి త్వరగా వ్యాప్తి చెందే వ్యాధి కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని హిరమండలం పీహెచ్‌సీ వైద్యాధికారి, పాతపట్నం యూనిట్ క్షయవ్యాధి నిర్మూళనా అధికారి సీహెచ్ సాయిగీత అన్నారు. హిరమండలం న్యూ బ్యారేజీ సెంటర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ క్షయ వ్యాధి నిర్మూళనకు కృషి చేయాలన్నారు.

బూర్జ: క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా, అవగాహన కలిగి ఉండాలని బూర్జ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జి.రాజశేఖర్ అన్నారు. బూర్జ గ్రామంలో జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జలుమూరు: జలుమూరులో పీహెచ్‌సీ వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతోందన్నారు. వైద్యులు చల్ల వంశీకృష్ణ, పద్మావతి, చినరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న దృశ్యం

ఆమదాలవలస: పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు భయాన్ని వీడి బాగా రాయాలని పొన్నాడ అప్పలనరసమ్మ, చిన్నవాడు సేవా సంస్థ అధ్యక్షుడు పొన్నాడ వరాహనరసింహులు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థులకు పరీక్షకు అవసరమయ్యే సామగ్రిని శుక్రవారం వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు దుప్పల రామారావు, విశ్రాంతి ఉపాధ్యాయులు కె.జనార్దనరావు, జి.మోహన్‌రావు, పాపారావు పాల్గొన్నారు.

పైడికి ఉత్తమ రైతు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న వరహానర్శింహం

సరుబుజ్జిలి: నక్కలపేట గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు పైడి వరహానర్సింహం 2023–24 ఏడాదికి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి ఉత్తమ రైతు పురస్కారం పొందారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (గుంటూరు)లోని వ్యవసాయ పరిశోధనా స్థానంలో జరిగిన ఉగాది వేడుకల్లో పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి పురస్కారంతోపాటు రూ. ఐదువేలు నగదు బహుమతి, జ్ఞాపికతో వరహానర్సింహంను సత్కరించారు.

మంచినీటి సమస్య నివారణకు ప్రత్యేక సెల్

మెళియాపుట్టి: గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో చంద్రకుమారి చెప్పారు. మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే తెలియజేయడానికి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామన్నారు. సీనియర్ సహాయకులు అందుబాటులో ఉంటారని.. సమస్యలను 99083 95410 నంబర్‌కు తెలియజేయాలన్నారు.

స్థల వివాదంపై తహసీల్దార్ పరిశీలన



కొలతలు వేస్తున్న అధికారులు

మెళియాపుట్టి: మర్రిపాడు–సీ గ్రామంలో ఒకే సర్వేనంబర్ (289–9)లో ఉన్న భూమిని గ్రామానికి చెందిన సాంబయ్య వజ్రపుకొత్తూరు మండలానికి చెందిన మామిడి గోవిందుకు విక్రయించాడు. అయినప్పటికీ అదే సర్వేనంబర్లో సాంబయ్యకు కూడా భూమి ఉందని చెప్పగా ఇద్దరికీ వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఇరువురూ పరస్పరం టెక్కలి సబ్‌కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదు చేయడంతో వారు పరిశీలించి వివరాలు అందించాలని మెళియాపుట్టి తహసీల్దార్ సరోజినికి ఆదేశించారు. దీంతో ఫిర్యాదుదారులు, పోలీసులతో శుక్రవారం వెళ్లి వివాదాస్పదం స్థలంలో రెవెన్యూ అధికారుల సమక్షంలో కొలతలు తీశారు.పూర్తివివరాలు సబ్‌కలెక్టర్‌కు నివేదిస్తామని తహసీల్దార్ సరోజిని తెలిపారు. ఎస్సై రాజేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పాతపట్నం: పాతపట్నం ఆల్ఆంధ్రరోడ్డు సమీపంలోని షిర్డీగిరిపై ఉన్న షిర్డీ సాయిబాబా మందిరం వద్ద ఉగాది వసంతోత్సవాల్లో భాగంగా శుక్రవారం తీరువీధి నిర్వహించారు. ఆల్ఆంధ్ర రోడ్డు మీదుగామార్కెట్, బ్రహ్మణవీధి, జూబ్లిహిల్స్ రోడ్డుమీదుగా తీరువీధి సాగింది. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మందిరం నిర్వాహకులు తారకేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థులు ఎంపిక



వందాన క్రిష్ణసాయి



కూన లహరి

పొందూరు: తాడివలస జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎల్.హేమనాచార్యులు శుక్రవారం తెలిపారు. స్కాలర్‌షిప్ కోసం నిర్వహించిన పరీక్షలో వందాన క్రిష్ణసాయికి 134, కూన లహరికి 114 మార్కులు రావడంతో ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికై య్యారని చెప్పారు. విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

మెళియాపుట్టి: మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారు. స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన పొట్నూరు దివ్యశ్రీ, చాపర పాఠశాలకు చెందిన ఆర్.అశ్విని, ఎస్.కావ్య, జెహర్షిత, కొసమాల పాఠశాలకు చెందిన ఎన్.జ్యోత్స్న, ఎస్. హర్షవర్ధన్, ఆర్.జస్వంత్, గొప్పిలి పాఠశాలకు చెందిన పి.భవాని, చీపురుపల్లికి చెందిన ఎం.ప్రసన్న, పెద్దపద్మాపురం పాఠశాలకు చెందిన నరేష్, శ్యామ్‌సుందరరావు అర్హత సాధించినట్లు ఆయా పాఠశాలల హెచ్ఎంలు తెలిపారు.

కొత్తూరు: కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పి.శ్రీయాని, సీహెచ్ లక్ష్మీ భవానీలు నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు ఇన్‌చార్జి హెచ్ఎం వైకుంఠరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు ఏడాదికి రూ. 12 వేలు స్కాలర్‌షిప్‌గా అందిస్తోందన్నారు. ఎన్ఎంఎంఎస్ ఎంపిక పరీక్షలో శ్రీయానికి 116, లక్ష్మీభవానికి 113 మార్కులు వచ్చినట్లు చెప్పారు.



పి.శ్రీయాని



సీహెచ్ లక్ష్మీభవాని

వర్మీ కంపోస్టు ఉత్పత్తి చేయాలి



వర్మీ కంపోస్టు గురించి అవగాహన కల్పిస్తున్న వెంకటరాజు

సారవకోట: చెత్త నుంచి సంపద కేంద్రాలలో వర్మీ కంపోస్టు ఉత్పత్తి చేయాలని డీపీఆర్పీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటరాజు సూచించారు. అవలింగి గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా సారవకోట, ఎల్ఎన్‌పేట, జలుమూరు మండలాల పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేడ సేకరణ కోసం రైతులతో ఒప్పందం కుదుర్చుకుని వర్మీ కంపోస్టు ఎరువులను తయారు చేయాలన్నారు. గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తను ఎరువుగా తయారు చేసేందుకు, ప్లాస్టిక్‌కు రీసైక్లింగ్‌కు వినియోగించాలన్నారు. ఎంపీడీఓలు విశ్వేశ్వరరావు, ఆర్.కాళీ ప్రసాద్, జీవీ.రవికుమార్, ఎల్ఎన్‌పేట ఈఓపీఆర్డీ శ్యామలాకుమారి పాల్గొన్నారు.

చిరుధాన్యాల వినియోగంపై అవగాహన



హిరమండలం: అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బూర్జ: చిరుధాన్యాల వినియోగంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ కర్నేన దీప, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం పి.బాబూరావు అన్నారు. ఓవీపేట గ్రామంలో డ్వాక్రా సంఘ మహిళలతో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని చిరు ధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. ఆసరా మూడో విడతలో విడుదల చేస్తున్న నగదును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, స్థానిక సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, కంట్లాం సర్పంచ్ ఎస్.ఉదయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, ఐ.వెంకటరావు పాల్గొన్నారు. తొలుత గ్రామంలో అవగాహన ర్యాలీ చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో మంచి దిగుబడి

హిరమండలం: ప్రకృతి వ్యవసాయంతో మంచి దిగుబడులు సాధ్యమని ప్రకృతి వ్యవసాయ మండల కమిటీ ప్రతినిధి బి.రమణమ్మ అన్నారు. మహాలక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 నుంచి 30 రకాల విత్తనాలను వేసవిలో సాగుచేయడం వల్ల భూమికి కావాల్సిన పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. ప్రతిరైతు నవధాన్యాల సాగు చేయాలన్నారు.

పోషక విలువతో కూడిన ఆహారం తీసుకోవాలి

ఎల్.ఎన్.పేట: సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవటం వలన ఆరోగ్యవంతంగా ఉంటారని ఆమదాలవలస ఐసీడీఎస్ సీడీపీవో కె.వి.బాలామణి అన్నారు. చొర్లంగి, మల్లికార్జునపురం గ్రామాల్లో సర్పంచ్ సవర గంగమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ్ పక్వాడ్–2023 వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య ఆహారంపై అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. రోజూ సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాల ఉత్పత్తులను ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు నవ భారతి, జ్యోతిలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసన్నపేట: ప్రతిఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అల్లు రమణమ్మ అన్నారు. కోమర్తి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షత్సవాల్లో భాగంగా గర్భిణిలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆహార పదార్థాల్లో పోషకాలు సమపాళ్లలో ఉండాలన్నారు. పిల్లలకు మంచి ఆహారం అందించాలని సూచించారు. వచ్చే నెల మూడో తేదీ వరకూ పోషణ పక్షోత్సవాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉంగటి చిన్నమ్ముడు, ఏఎన్ఎం పద్మావతి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

సరుబుజ్జిలి: యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యం సాధ్యమని బుద్ధ యోగా ఫౌండేషన్ శిక్షకులు తాడేల సాయి, ఈశ్వరరావు అన్నారు. చినకాగితాపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు యోగాలో మెలకువలు, చేకూరే ప్రయోజనాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

వేతనదారులు కనీస వేతనం పొందాలి

జలుమూరు: ఉపాధి హామీ పథకం వేతనదారులు కనీస వేతనం రోజుకు రూ.257 పొందేలా చర్యలు తీసుకోవాలని డ్వామా ఏపీడీ శైలజ సిబ్బందికి సూచించారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఏపీవో, టెక్నికల్ సిబ్బందితో శుక్రవారం సమీక్షించి మాట్లాడారు. ఈ నెలాఖరు నాటికి వేతనదారులకు వంద రోజులు పనికల్పించాలన్నారు. ఏపీవో పట్ట సోమేశ్వరరావు, సాంకేతిక సిబ్బంది ఉన్నారు.

నేటి నుంచి అమ్మవారి పండుగలు

కొత్తూరు: మండలం కేంద్రం కొత్తూరులోని రాజరాజేశ్వరి (దైవమమ్మ) అమ్మవారి పండుగలు ఈ నెల 25, 26 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నారు. కొమనాపల్లి ఇంటి ఇలవేల్పు కావడంతో ఆయా కుటుంబీకులు పండుగను వైభవంగ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆదివారం అమ్మవారికి ముర్రాలతో చల్లదనం చేస్తారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా 25 శాతం సీట్లు

నరసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు అర్హులకు ఉచితంగా ఇవ్వనున్నట్లు ఎంఈవో శాంతారావు తెలిపారు. మండలంలో 17 ప్రైవేటు పాఠశాలల్లో ఈ మేరకు ఒకటో తరగతిలో ప్రవేశాలు ఉంటాయన్నారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు ఏప్రిల్ పదో తేదీలోగా యాప్‌లో వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

తక్షణ సాయం అందజేత

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీకి చెందిన అనంత క్రిష్ణ ఇటీవల మృతి చెందాడు. దీంతో అతని కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకంలో తక్షణ సాయంగా పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని నామినీగా ఉన్న క్రిష్ణ భార్య అనంత యశోదకు సర్పంచ్ శిర్ల వేణుకుమారి, వైస్ ఎంపీపీ ప్రదీప్‌లు శుక్రవారం అందజేశారు. ఈవో కూర్మారావు, నాయకుడు శిర్ల జోగారావు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రవి, పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కొత్తూరు: కొత్తూరులోని ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు శుక్రవారం కురిగాం పీహెచ్‌సీ వైద్యాధికారితో పాటు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. వసతి గృహంలోకి మురుగు నీరు చేరడంతో విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించాలని వసతి గృహాన్ని ఈ నెల 23వ తేదీన సందర్శించిన సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. దీంతో పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. ఈవో బుజ్జిబాబు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

మండపం నిర్మాణానికి రూ. 50 వేల విరాళం

కొత్తూరు: గూనభద్ర ఆర్ఆర్ కాలనీ (భీమవరం)లో పాతపట్నం అమ్మవారి మండపం నిర్మాణానికి కొత్తూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గోగుల వరప్రసాదరావునాయుడు రూ. 50 వేల విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని మండపం నిర్మాణ కమిటీ సభ్యుడు, సర్పంచ్ పెదకోట సాధుబాబుకు శుక్రవారం అందజేశారు.

నేడు ఆమదాలవలస మండల సమావేశం

ఆమదాలవలస రూరల్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం.రేణుక తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ

కొత్తూరు: కొత్తూరు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తున్నారు. దీని కోసం కొత్తూరుకు చెందిన సాండి ప్రసాదరావును ప్రభుత్వం నియమించింది. దీంతో ఆయన విద్యార్థినులకు నిరంతరం శిక్షణ ద్వారా మెలకవలు నేర్పిస్తున్నారు.

న్యాయవాదుల నిరసన

కొత్తూరు: న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.అప్పారావు కోరారు. విజయవాడకు చెందిన న్యాయవాది అత్తమూరి వెంకటభగవాన్‌పై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినందుకు న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. వెంకటభగవాన్‌పై అక్రమ కేసులు ఎత్తి వేయాలని కోరారు. నిరసనలో న్యాయవాదులు వి.సుధాకర్, రాడ రాజు, వి. ఫాల్గుణరావు ఉన్నారు.

క్లుప్తంగా

కేజీబీవీలో ప్రవేశాలకు ఆహ్వానం

పోలాకి: మండలంలోని గంగివలస కేజీబీవీ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌ఓ శారద శనివారం తెలిపారు. ఈ నెల 27 నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 7, 8, 9వ తరగతుల్లోని ఖాళీలను సైతం భర్తీచేసేందుకు నోటిఫికేషన్ వచ్చినప్పటికీ ప్రస్తుతం తమ పాఠశాలలో సీట్లు ఖాళీగా లేవని తెలిపారు. ప్రవేశాల్లో తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రాధాన్యతతోపాటు రూల్ ఆఫ్ రిజర్వేషన్ సైతం వర్తిస్తుందన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



రావులవలసలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

నరసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలుపై మరింత నిఘా పెడుతున్నామని ఎంఈఓ శాంతారావు అన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి విద్యార్థికీ మధ్యాహ్న భోజనం నాణ్యతగా మెనూ ప్రకారం ఇవ్వాలన్నారు. మండలంలోని రావులవలస, గుండవల్లిపేట స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును శనివారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలులో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరిశీలన చేయాలన్నారు. రాగి మాల్ట్ పంపిణీ, రుచిపై ఎంఈఓ ఆరా తీశారు.

ఉచిత న్యాయ సలహాలను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న సివిల్ జడ్జి హరిప్రియ

నరసన్నపేట: జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సలహాలను స్థానిక సబ్ జైల్లో ఉన్న విచారణ ఖైదీలు వినియోగించుకోవాలని సివిల్ జడ్జి సి.హరిప్రియ సూచించారు. సబ్ జైల్‌ను శనివారం సందర్శించారు. విచారణలో ఉన్న ఖైదీల యోగ క్షేమాలను, జైల్లో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు ప్రైవేట్‌గా న్యాయ వాదులను నియమించుకోలేకపోతే జిల్లా ఉచిత న్యాయ సేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తారన్నారు. జైల్లో మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా, ఇతర సదుపాయాలు ఎలా ఉన్నాయి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జైల్లో 10 మంది ఖైదీలు ఉన్నారు.


జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఏఈ శంకరరావు

నరసన్నపేట: ప్రతీ పేద కుటుంబానికీ స్వంత ఇల్లు ఉండాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భావించి జగనన్న కాలనీలు నిర్మిస్తున్నారని, ఇళ్ల మంజూరైన లబ్ధిదారులు పనులు సకాలంలో పూర్తిచేయాలని నరసన్నపేట హౌసింగ్ ఏఈ శంకరరావు అన్నారు. లుకలాంలో ఇళ్ల లబ్ధిదారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ గ్రామంలో 64 ఇళ్లు ఇచ్చామని, వీటిలో 53 పూర్తయ్యాయన్నారు. మిగిలిన వారు పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఒక్కో లబ్ధిదారునితో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని నిర్మాణాలు తొందరగా పూర్తి చేయాలన్నారు. సర్పంచ్ తవిటి నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడులు చింతల వెంకటరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



తక్షణ సహాయాన్ని అందజేస్తున్న సర్పంచ్, తదితరులు

నరసన్నపేట: స్థానిక వీరన్నాయుడు కాలనీకి చెందిన ఊణ్ణ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతిని భార్య అనూరాధకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను సర్పంచ్ బూరల్లి శంకర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు శనివారం అందజేశారు. పేద కుటుంబాలకు వైఎస్సార్ బీమా ఎంతగానో ఆదుకుంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతింటి సింహాచలం, ఎంపీటీసీ డేవిడ్ తదితరులు ఉన్నారు.

మహిళలకు ఆర్థిక ఆసరా

- మూడో విడత నిధుల విడుదల
- సీఎం జగన్‌కు మహిళలు కృతజ్ఞతలు



సరుబుజ్జిలి: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

నరసన్నపేట: స్వయం శక్తి సంఘాలను వైఎస్సార్ ఆసరాతో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుటుందని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఆసరా పథకం మూడో విడత నిధుల పంపిణీ సందర్భంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రసంగాన్ని శనివారం సభ్యులు విన్నారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ఎంపీపీ మాటాడారు. మండలంలో 1567 సంఘాలకు వైఎస్సార్ ఆసరా వర్తించిందన్నారు. ఈ సంఘాల్లో ఉన్న సభ్యులు 16,700 మందికి రూ.11.40 కోట్ల నిధులు సీఎం జగన్ విడుదల చేశారన్నారు. ఎంపీడీఓ బి.మధుసూదనరావు, ఏపీఎం హేమసుందర్, వైఎస్సార్‌సీపీ నాయకులు సురంగి నర్సింగరావు, పాగోటి రాజారావు, రాజాపు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: మహిళలు అన్నిరంగాల్లో ఆర్థికంగా వృద్ధిచెందే విధంగా సీఎం జగన్‌హన్‌రెడ్డి అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారని మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు బొడ్డేపల్లి చామంతి తెలిపారు. 3వ విడత ఆసరా కార్యక్రమం ప్రారంభం సందర్భంగా శనివారం నందికొండ కాలనీలో మహిళలు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకాలు చేశారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. 3వ విడతలో 612 సంఘాల్లోని 6718 మంది సభ్యులకు రూ.4.35 కోట్లు జమచేయడం జరుగుతుందని వైకేపీ ఏపీఎం కమలకుమారి పాండ్యన్ తెలిపారు. సరుబుజ్జిలి సర్పంచ్ బొడ్డేపల్లి చాందినివెంకటసూర్య, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సారవకోట: మండలంలోని 1047 స్వయం శక్తి సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం వర్తింపజేసినట్లు వైఎస్సార్ క్రాంతి పథకం ఏపీఎం గోవిందరాజులు తెలిపారు. స్థానిక కార్యాలయంలో 3వ విడత ఆసరా పథకం కార్యక్రమాన్ని సభ్యులు టీవీల ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1047 సంఘాలకు రూ.6,24,01,859 జమ కానుందన్నారు. ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు: సీఎం జగన్‌మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మధరావు అన్నారు. పాగోడు సచివాలయంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమంలో భాగంగా చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు. ఆసరా ద్వారా డబ్బులతో పాడిపరిశ్రమ అభివృద్ధి, అల్లికలు, గొర్రెలు పెంపకం, చిరు వ్యాపారాలు చేసుకున్న మహిళ జీవన స్థితిగతులు మెరుగుపడుతున్నాయన్నారు. చెన్నాయవలస సర్పంచ్ బి.ప్రసాద్, స్వయం శక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆమదాలవలస రూరల్: స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్సార్ ఆసరా మూడో విడత నిధులు విడుదల చేయడంతో మహిళల్లో ఆనందం కనిపిస్తుందని ఏపీఎం పి.కూర్మారావు అన్నారు. వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ప్రారంభించడంతో గ్రామాల్లో పండగ వాతావరణం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రత్యేక ప్రసారాల ద్వారా మహిళలు వీక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులతో జీవనోపాధులు పెంపొందించడానికి అవకాశం కలుగుతుందన్నారు.

హిరమండలం: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మూడో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని టీవీ ద్వారా డ్వాక్రా మహిళలు తిలకరించారు. ఏలూరు జిల్లాలోని దెందులూరులో వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని డ్వాక్రా టీవీల ద్వారా మహిళలు వీక్షించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు ఎ.వి.సురేష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నరసన్నపేట: మాట్లాడుతున్న ఎంపీపీ ఆరంగి మురళి



జలుమూరు: మాట్లాడుతున్న మన్మథరావు



హిరమండలం: వెలుగు కార్యాలయంలో టీవీ ద్వారా తిలకిస్తు్న్న డ్వాక్రా మహిళలు

పలు శాఖల పనితీరుపై సభ్యుల ధ్వజం



పథకాలను వివరిస్తున్న ఏపీఎం త్రినాథమ్మ

కొత్తూరు: మండలంలోని వ్యవసాయం, విద్య, వెలుగు శాఖల అధికారులు పనితీరుపై ఎంపీపీ సవర సావిత్రి, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, సర్పంచ్ ఎస్.అప్పన్న, ప్రత్యేక ఆహ్వానితులు ప్రశాంత్ కుమార్‌తోపాటు పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ధ్వజమెత్తారు. మండల పరిషత్ కార్యాలయంలోఎంపీడీఓ పావని అధ్యక్షతన శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పలు పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తుంటే.. ఆ మొత్తాన్ని బ్యాంకు అధికారులు రుణాలకు జమ చేస్తున్నారని, ఈ విషయంపై వెలుగు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఏపీఎంను నిలదీశారు. విద్యా శాఖ ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లు, విద్యా కానుక, రాగిజావ వంటి పథకాల పంపిణీకి ఎంపీపీతోపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు ఎందుకు ఆహ్వానించడం లేదని ఎంఈఓ శ్రీధర్‌ను ప్రశ్నించారు. మెట్టూరు బిట్-1, 2 ఆర్ఆర్ కాలనీలకు మెగా మంచినీటి పథకం ద్వారా తాగు నీరు అందివ్వాలని పలుసార్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మణికంఠకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. వారం రోజుల్లో తాగునీరు అందిస్తామని జేఈ హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోల్లో మిల్లర్లతో గ్రామ వ్యవసాయ సహాయకులు కొంతమంది కుమ్మక్కు కావడంతో రైతులకు అన్యాయం జరిగిందని ఏఓ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. మెట్టూరు బిట్-1లో వంశధార మిగులు భూమి సుమారు నాలుగు ఎకరాల కంటే ఎక్కువ ఉన్నప్పటికీ పీహెచ్‌సీ నిర్మాణానికి కేవలం ఎకరా స్థలం రెవెన్యూ అధికారులు కేటాయించడంపై వైస్ ఎంపీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధి పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి అందిస్తున్న రాయితీలను ఏపీఎం ప్రేమలత వివరించారు. పలు శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలను సంబంధిత అధికారులు వివరించారు. వైద్యాధికారి శ్రీలక్ష్మి, జేఈలు మణికంత, రాజశేఖర్, ఈఓపీఆర్డీ కృష్ణారావు, ఏసీడీపీఓ విమలకుమారి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా మోహన్‌రావు



ప్రమాణం చేస్తున్న యూటీఎఫ్ మండల కమిటీ

పాతపట్నం: యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా పి.మోహన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ శాఖ ఎన్నికల అధికారి మజ్జి వెంకటరమణ, ఎన్ని రవికుమార్ తెలిపారు. స్థానిక ఆల్‌ఆంధ్రా రోడ్డు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో యూటీఎఫ్ మండల శాఖ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎ.దాలయ్య, ప్రధాన కార్యదర్శిగా కె.లచ్చయ్య, సహాయ అధ్యక్షులుగా ఎస్ పార్వతి, పి.కృష్ణారావులు, ట్రెజరీగా ఎ.అప్పలస్వామి, అడిట్ కమిటీ కన్వీనర్‌గా బి.సింహాచలం, పలువురు కార్యదర్శులను ఎన్నికున్నట్లు తెలిపారు. జిల్లా కన్సీలర్లుగా పి.మోహన్‌రావు, కె.లచ్చయ్య, ఎం.శంకరరావు, ఎస్.శ్రీనివాసరావు, జి.కవీశ్వరరావు, సుభాష్ చంద్ర పాత్రోను ఎన్నికున్నారు. నూతన కమిటీని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం

జలుమూరు: చలి వేంద్రాలు ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులతోపాటు ప్రజలు దాహార్తి తీరుతుందని చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు పాగోటి రాజప్పలనాయుడు అన్నారు. చల్లవానిపేట జంక్షన్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈఓపీఆర్డీ ఈశ్వరరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కొత్తూరు: పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించిన కార్యకర్తలు



జలుమూరు: జోనంకిలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సుజాత

జలుమూరు: పౌష్టికాహారతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ పర్యవేక్షకులు మనోహారి, సుజాత అన్నారు. జోనంకి, కరవంజ గ్రామాల్లో పోషణ్ కార్యక్రమంలో భాగంగా బాలింతలు, గర్భిణులకు శనివారం పౌష్టికాహారం అందించారు. ప్రతి నెలా వైద్య పరీక్షలు, బరువులు తూయించి అనవసరమైన మందులు అందజేయాలన్నారు. రక్తహీనత అరికట్టడం ద్వారా మాతాశివుమరణాలు తగ్గుతాయన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తూరు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మెట్టూరు బిట్-2 ఆర్ఆర్ కాలనీ సర్పంచ్ యర్లంకి ధర్మారావు అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో పెద్దకొల్లివలస క్లస్టర్ స్థాయి పౌష్టికాహార ఉత్సవాలను సర్పంచ్ శనివారం ప్రారంభించారు. ఆర్ఆర్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు వినియోగించుకోవాలన్నారు. పెద్దకొల్లివలస సూపర్‌వైజర్ అల్లు సరస్వతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొందూరు: గర్భిణీల్లో పౌష్టికాహార లోపాలను ప్రారంభంలోనే గుర్తించడం ద్వారా పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించవచ్చునని సీడీపీఓ పాపినాయుడు అన్నారు. పోషకాహార వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పోషకాహార లోపాలను అధిగమించేందుకు పోషక పక్వాడా వేడుకలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన



సృజనకు అభినందనలు తెలియజేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సిబ్బంది

బూర్జ: మండలంలోని ఓవీపేట ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని వాయిలపల్లి సృజన ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బొడ్డేపలి శ్రీనివాసరావు తెలియజేశారు. విద్యార్థినికి శనివారం ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా విజయలక్ష్మి



ఆమదాలవలస: ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా కణితి విజయలక్ష్మిబాయ్ ఎన్నికయ్యారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు జరిగిన ఎన్నికలు శనివారం నిర్వహించారు. సీనియర్ న్యాయవాదులు పైడి వరహానరసింహులు, విజయలక్ష్మి మధ్య పోటీ జరిగింది. 10 ఓట్లు మెజార్టీతో విజయలక్ష్మి విజయం సాధించారు. బార్ అసోసియేషన్‌లో 64 ఓట్లు ఉండగా 56 ఓట్లు పోలయ్యాయి. విజయలక్ష్మిని పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.


విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

పాతపట్నం: స్థానిక ఆల్‌ఆంధ్రరోడ్డు సమీపంలోని షిర్డీ గిరిపై ఉన్న షిర్డీ సాయిబాబా మందిరం వద్ద ఉగాది వసంతోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పాతపట్నం నగరంతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. మందిరం నిర్వహకులు తారకేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈకేవైసీ చేయించుకోవాలి

పొందూరు: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ పింఛన్‌దారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అంకం ధర్మారావు, పాలిశెట్టి సూర్యప్రకాశరావు అన్నారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పొందూరు సబ్ ట్రెజరీ పరిధిలో 912 మంది పింఛన్‌దారులున్నారని, కేవలం 234 మంది మాత్రమే ఈకేవైసీని చేయించుకున్నారన్నారు. మిగిలిన వారంతా త్వరగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

వాహనదారుల అవస్థలు



అండర్ పాసేజ్ కింద నిలిచిన వర్షం నీరు

పొందూరు: మండలంలోని చినబొడ్డేపల్లి లెవెల్ క్రాసింగ్ (రైల్వే గేటు) పక్కన నిర్మించిన అండర్ పాసేజ్‌లో వర్షం నీరు భారీగా చేరడంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అండర్ పాసేజ్‌లో మూడు అడుగుల నీరుచేరింది. వర్షం నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సిమెంట్ బెంచీని వితరణ చేస్తున్న లయన్స్ గవర్నర్

నరసన్నపేట: లయన్స క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు అధికంగా నిర్వహించాలని లయన్స్ గవర్నర్ పల్లవి ఊషారాజు సూచించారు. నరసన్నపేటలో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కోర్టు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద రెండు సిమెంట్ బెంచీలను లయన్స్ క్లబ్ వితరణ చేయగా వాటిని ఆమె ప్రారంభించారు. లెప్రసీ కాలనీలోని పేద కుటుంబాలకు వంట పత్రలు పంపిణీ చేశారు. స్థానికులకు రూ.5 వేలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరసన్నపేట లయన్స్ క్లబ్‌లో సేవా కార్యక్రమాలు బాగా విస్తరించాలని సూచించారు. గ్రామాల్లో పర్యటించి పేద కుటుంబాలను ఆదుకోవాలని, విరివిగా మెడికల్ క్యాంప్‌లు చేపట్టి పేదలకు వైద్య సహాయం అందించాలన్నారు. నరసన్నపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బోయిన బాలకృష్ణ, కార్యదర్శి సాయి శ్రీనివాస శర్మ, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణతోపాటు సభ్యులు రమేష్, బాలగంగాధర్, కృష్ణ, రమణ సాహు, ఊణ్ణ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాభావంతో పనిచేయాలి



మాట్లాడుతున్న మండల కన్వీనర్ సూర్యం

పాతపట్నం: మండలంలోని వలంటీర్లు, గృహసారథులు సేవాభావంతో పనిచేయాలని గ్రామ సచివాలయ మండల కన్వీనర్ ఏనుగుతల సూర్యం అన్నారు. మండలంలోని కొరసవాడ, కాగువాడ గ్రామ సచివాలయాల్లో శనివారం సమావేశం నిర్వహించారు. వలంటీర్ పరిధిలోని 50 ఇళ్లకు ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలని, అర్హులను, గుర్తించి సంక్షేమ పథకాలను అందజేయాలన్నారు. సమావేశంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ మడ్డు తాతయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు మాధవ్ పుల్లాయ్, ఎంఎల్‌ఓ జీవన్, కాగువాడ సర్పంచ్ నల్లి జగదీశ్వరరావు, సచివాలయ కన్వీనర్ మధుబాబు, వైస్ సర్పంచ్ దేవాంగుల జిల్లా అధ్యక్షుడు, దేవాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ మంచు చంద్రయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చీరల పంపిణీ

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రామ వలంటీర్లకు పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి చీరలు అందజేయాలని పంపించారని శ్యామలాపురం పునరావాస కాలనీ సర్పంచ్ బలగ లక్ష్మి అన్నారు. మహిళా వలంటీర్లతో పాటు ఇతర వలంటీర్ల కుటుంబ సభ్యులకు శనివారం పునరావాస కాలనీలో చీరలు పంపిణీ చేశారు. ఉగాది పండగ రోజున చీరలు పంపిణీ చేయాల్సి ఉండగా.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అప్పట్లో చీరలు పంపిణీ చేయలేక పోయామన్నారు. దబ్బపాడు గ్రామంలో సర్పంచ్ ముద్దాడ మోహిని చీరలు పంపిణీ చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బలగ గోవిందరావు, ముద్దాడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన నాడు-నేడు పనులు

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల వద్ద చేపడుతున్న నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంఈఓ దుప్పల రామారావు అన్నారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో హెచ్ఎంతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు చేపడుతున్న నాడు-నేడు పనుల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. మొదటి విడతలో 34 పాఠశాలలకు సంబంధించి పనుల ప్రగతి, వచ్చిన నిధులను రెకాన్సిలేషన్ చేసుకుని పూర్తి సమాచారాన్ని మండల రిసోర్స్ కేంద్రానికి అప్పగించాలని ఆదేశించారు. రెండో విడత 37 ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల విద్యా సంక్షేమాధికారి పైడి కూర్మారావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం



ఇళ్ల నిర్మాణాల గురించి హౌసింగ్ ఏఈని ప్రశ్నిస్తున్న సభ్యులు

ఆమదాలవలస రూరల్: గ్రామాల అభివృద్ధికి అందరి సహకారం అవసరమని ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత ఉన్న లబ్ధిదారులకు అందజేయడానికి గ్రామాల్లోని నాయకులు కృషి చేయాలని సూచించారు. ఉపాధి పనుల వద్ద వేతనదారులు తగిన సౌకర్యాలను కల్పించాలని ఏపీఓకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అవకతవకలు చోటు చేసుకుంటున్నా. సంబంధిత సూపర్‌వైజర్లు స్పందించడం లేదని కొర్లకోట ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు తెలిపారు. జగనన్న కాలనీలో ఇంత వరకు ఇళ్ల నిర్మాణాలను జరపలేదని కణుగులవలస సర్పంచ్ నూక రాజు తెలియజేశారు. హౌసింగ్ సిబ్బంది నిర్లక్ష్యం వలన ఇళ్ల నిర్మాణ పనులు సాగడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ సమస్యలు లేకుండా మండలంలో 215 విద్యుత్ స్తంభాలను అదనంగా ఏర్పాటు చేసినట్లు ఎలక్ట్రికల్ ఏఈ బి.రవికుమార్ తెలిపారు. గ్రామాల్లో అవసరమైతే పంచాయతీ తీర్మానం చేస్తే విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఖరీఫ్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు ముందస్తుగా ఆర్‌బీకేల నుంచి ఇండెంట్ పెడితే గ్రామాల్లోకి సరఫరా చేస్తామని ఏఓ మెట్ట మోహనరావు తెలిపారు. ఎంపీడీఓ ఎం.రేణుక, ఏపీఎం కూర్మారావు, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బెవర కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేటినుంచి ఓబీఎస్‌కు ఆర్టీసీ సర్వీసులు

నరసన్నపేట: కరోనా సమయంలో నిలిచిపోయిన నరసన్నపేట నుంచి ఓబీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులను ఆదివారం నుంచి పునరుద్ధరిస్తున్నారు. ప్రస్తుతానికి రెండు సర్వీసులను పలాస, శ్రీకాకుళం టూ డిపోల నుంచి నడిపేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు పలాస ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్‌కుమార్ శనివారం తెలిపారు. నరసన్నపేట కాంప్లెక్స్ వద్ద ఆదివారం ఉదయం 8.30 గంటల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ పలాసలో ఉదయం బయలు దేరిన బస్సు టెక్కలి, నరసన్నపేట, రామలక్ష్మణ జంక్షన్, సూర్యమహాల్, అరసవల్లి కూడలి మీదుగా ఓబీఎస్‌కు చేరుతుందన్నారు. అక్కడి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా డేఅండ్‌నైట్, రామలక్ష్మణా కూడలి మీదుగా నరసన్నపేటకు బస్ వస్తుందన్నారు. ఈ విధంగా పలాస నుంచి ఒక బస్, శ్రీకాకుళం టూ డిపో నుంచి మరో బస్సు నడుస్తుందన్నారు. ప్రయాణికులు గమనించాలన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కృషి మేరకు ఓబీఎస్‌కు బస్సులు నడుతున్నట్లు తెలిపారు.

గిరిజన యువకునికి ఉచితంగా చికిత్స



వైద్యులను అభినందిస్తున్న సవర వసయ్య తల్లిదండ్రులు

సరుబుజ్జిలి: వెన్నెలవలస గ్రామానికి చెందిన గిరిజన యువకుడు సవర వసయ్య ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స చేసుకునేందుకు ఆర్థిక స్థోమత లేదు. దీంతో శ్రీకాకుళం గ్లోబల్ న్యూరోకేర్ ఆస్పత్రి అధినేత ప్రముఖ న్యూరోసర్జన్ గౌతమ్‌దేవ్‌రెడ్డి స్పందించి రూ.80వేల చికిత్సను తన ఆస్పత్రిలో ఉచితంగా అందించారు. మందులు అందించి, అంబులెన్స్ ద్వారా తన గ్రామానికి నయంచేసి శనివారం పంపించారు. ఈ ట్రీట్మెంట్‌లో ఆర్థోపెడిక్ సర్జన్ కింతలి రవికుమార్, సామాజికి సేవా కార్యకర్త అత్తులూరి జగదీష్ (గిరిబాబు) పాల్గొన్నారు.

జలుమూరులో కుంకుమార్చనలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

జలుమూరు: మండల కేంద్రంలోని నీలమణి అమ్మవారు ఆలయ పునఃప్రతిష్టలో భాగంగా శనివారం ముగింపు రోజు అమ్మవారికి కుంకుమపూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సర్వదర్శనాలు కల్పించారు. అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.